

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## విద్యార్థులు క్రీడా రంగంలో రాణించాలి




**నెల్లూరు, జనవరి 5, ప్రభాతవార్త-వైద్యం** విద్యార్థి దశ నుండే క్రీడాకారులుగా రాణిస్తే, మానసిక, ఒత్తిళ్ళను జయించ డంతో పాటు ఆరోగ్యంగా ఉండ వచ్చని నెల్లూరు నగర్ డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఆది వారం చింతారెడ్డిపాలెంలో ఉన్న నారాయణ స్పోర్ట్స్ మీట్ ము గింపు కార్యక్రమంలో నెల్లూరు నగర డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో కూడా ఉత్సాహంగా పాల్గొని మంచి క్రీడాకారులుగా రాణించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో చూసేందుకు ఎంతో కష్టపడి చదివించడం జరుగుతుందన్నారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్లో నాణ్యమైన విద్యతో పాటు ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. నారాయణ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా కబడ్డీ, ఖోఖో, త్రో బాల్ రన్నింగ్‌రేస్, తదితర క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు మెమోంటోలు , ప్రైజులు అందించారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆర్ఐ ఆదిశేషయ్య,అన్నిపాఠశాలల ప్రిన్సిపాళ్లు,ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారులు ముస్తాబు

**- రూ.2.66 కోట్లతో హాస్టళ్లకు మౌలిక వసతులు - రామనారాయణరెడ్డి**



**నెల్లూరు, జనవరి 5, ప్రభాతవార్త-వైద్యం** సంక్రాంతి పండుగ తర్వాత ఆత్మకూరు నియోజకవర్గంలో తొలి విడతగా 199 సిమెంటు రోడ్లను రూ.10.34 కోట్లు మంజూరు 143 రహదారులను చేసి పూర్తి చేశామని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరించారు. నెల్లూరు నగరంలోని రామనారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం పంచాయతీ రాజ్ అధికారులు, ఎంపీడీఓలతో సమావేశం అయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో మొదటి విడతగా 199 సిమెంట్ రోడ్లను రూ.10.34 కోట్లతో మంజూరు చేసి ఇప్పటి వరకు 143 రహదారులను పూర్తి స్థాయిలో నిర్మించగా, మిగిలిన రహదారి నిర్మాణాలను కూడా త్వరగా పూర్తి చేసి సంక్రాంతి పండుగ అనంతరం ప్రారంభోత్సవాలు చేసి పల్లెల్లో రహదారులను అంధంగా ముస్తాబు చేస్తామని ఆనం వెల్లడించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రూ.10.20 కోట్లతో నూతనంగా మరిన్ని సిమెంట్ రోడ్లను మంజూరు చేశామని చెప్పారు. ప్రత్యేక కార్యచరణతో సిమెంటు రోడ్లను వేగవంతంగా పూర్తి చేస్తామని, అదే విధంగా నియోజకవర్గంలోని 10 సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు రూ.2.66 కోట్లతో పూర్తి స్థాయిలో అన్ని మౌలిక సదుపాయాలతో పునర్నిర్మాణంచేపట్టి దళిత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ సారధ్యంలో అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నా మని రామనారాయణరెడ్డి తెలియజేశారు.

## భాష ఆగిపోతే శ్వాస ఆగిపోయినట్లే

**- రెండో రోజు ఘనంగా ప్రపంచ తెలుగు సమాఖ్య మహా సభలు**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**



**నెల్లూరు రూరల్, జనవరి 5, ప్రభాతవార్త** మన భాష ఆగిపోతే శ్వాస ఆగిపోయినట్లేనని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఉద్ఘాటించారు. మన భాషను మనం కాకపోతే ఇంకెవరు మాట్లా డతారని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరుగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య సమావేశాల 2వ రోజు ఉదయం ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న వెంకయ్య నాయుడుకి సమాఖ్య అధ్యక్ష ఉపాధ్యక్షులు ఇందిరా దత్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆత్మీయ స్వాగ తం పలికారు. అనంతరం వేదికపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ప్రత్యేకంగా ఆకర్షించాయి. అనంతరం యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ స్వాగతోపన్యాసం అందించారు. ఈ సందర్భంగా వెంక య్య నాయుడు మాట్లాడుతూ ఈ ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వై వార్షిక అంతర్జాతీయ మహాసభలకు విచ్చేసి అందరినీ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భాషను కాపాడుకునేందుకు సమాఖ్య చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అందుకు ప్రతిఒక్కరినీ పేరుపేరునా అభినందిస్తున్నామని చెప్పారు. భాషా సంస్కృతిని భవిష్యత్తు తరాలకు ఒక సంపదగా అందించాలని ఆయన కోరారు. మన భాషను మనం కాపాడుకోకుంటే ఇంకెవరు కాపాడుతారని, మన భాషను మనం మాట్లాడకుంటే ఇంకెవరు మా ట్లాడతారని ఆయన ప్రశ్నించారు. తెలుగును ప్రాథమిక విద్యలో తప్పనిసరి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. దేశంలో ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించిన వారు మన తెలుగులో ప్రాథమిక విద్యను అభ్యసించినవారేనని ఆయన స్పష్టం చేశారు. పరిపాలనా భాషగా మాతృభాషను ఉపయోగిస్తేనే ప్రజలకు చేరుతుందన్నారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు ప్రయత్నాన్ని ఆయన అభి నందించారు. మానసిక చైతన్యానికి, విజ్ఞాన వినోదాలకు, ఆనందోత్సాహాలకు మాతృభాష కీలకమని, మన మాతృభాషను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రస్తావించారు. తెలుగు భాషకు ఉన్న చరిత్ర చాలా గొప్పదని వివరించారు. వచ్చీ రానీ ఇంగ్లీష్‌లో మాట్లాడేకంటే.. స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటం ఉత్తమమని పేర్కొన్నారు. ఇంగ్లీషు వ్యామోహంతో మాతృభాషను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు, అభివృద్ధి ఉందని ఆయన స్పష్టం చేశారు. మాతృభాష అంటే మాట్లాడుకునే నాలుగు మాటలే కాదని, మన సంస్కృతి అని ఉద్ఘాటించారు. అన్ని రంగాల్లోనూ తెలుగు వినియోగం పెరగాలన్నారు. నమస్కారమే మన సంస్కారం అని, మన మధురమైన భాషలోనే మన జీవనం సాగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పలువురు కళాకారులను ఆయన సత్కరించి జ్ఞాపికను అందించారు.

## దినేష్‌రెడ్డికి సన్మానం



**కోవూరు, జనవరి 5ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్విరాన్‌మెంట్ మేనేజిమెంట్ కార్పొరేషన్ చైర్మన్ అయిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో టీడీపీ నేతలు పటాన్ నజీర్‌బాషా, బెల్లంకొండ శ్రీహరిలు కలిసి శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసిన 4 వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు



**నెల్లూరు రూరల్, జనవరి 5, ప్రభాతవార్త** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ ..పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి.4 వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులురాజ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు వైసీపీ కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జనవరి5ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 2194 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తి సామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 71.622 టిఎంసిల నీరు నిల్వఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 600,పెన్నాడెల్టాకు 2050, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.708 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## నగరంలో ఘనంగా ప్రారంభమైన జాతీయస్థాయి క్యారమ్స్‌పోటీలు

✦ 4 రోజులపాటూ నిర్వహణ -పాల్గొన్న 400మంది క్రీడాకారులు

✦ కీడలతో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్

✦ ఐసిఎఫ్ అంతర్జాతీయ అధ్యక్షులు జోసెఫ్ మేయర్







**నెల్లూరు, జనవరి5 ప్రభాతవార్త-విద్య** ఆంధ్రప్రదేశ్ క్యారమ్స్ అసోసియేషన్,జిల్లా క్యారమ్స్ అసోసియే షన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నెల్లూరు నగరం లోని నెల్లూరు క్లబ్‌లో ఆదివారం 29వ ఆల్ ఇండి యా ఫెడరేషన్ క్యారమ్స్ టోర్న మెంట్-2025 మహిళల,పురుషుల పోటీలను ఘనంగా ప్రారం భించారు. ఈ ప్రారంబోత్సవ వేడుకల్లో ముఖ్య అతి థులుగా స్విట్జర్లాండ్‌కు చెందిన ఇంటర్నే షనల్ క్యారమ్‌ఫెడరేషన్(ఐసిఎఫ్)అధ్యక్షులుజోసఫ్ మే యర్,నెల్లూరు రూరల్‌ఎమ్మెల్యే కోటంరెడ్డిశ్రీధ ర్‌రెడ్డి , ఆల్ ఇండియా క్యారమ్ ఫెడరేషన్ అధ్యక్షులు రాకిబుల్ హుస్సేన్,తూర్పురాయలసీమ ఉపాధ్యా య ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జోసెఫ్ మేయర్ మాట్లాడుతు క్రీడలతో క్రీడాకారులకు ఉజ్వల భవి ష్యత్ ఉంటుందన్నారు. నేడు జాతీయస్థాయి టో ర్నమెంట్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో నిర్వ హించటం సంతోషంగా ఉందన్నారు.దేశంలోని రా ష్ట్రాలతో పాటూ కేంద్రపాలిత ప్రాంతాల నుండి కూ డా వచ్చి ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారు లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల నిర్వ హించిన క్యారమ్స్ ప్రపంచ కప్‌లో తమిళనాడుకు చెందిన 17 సంవత్సరాల ఖజీమా దేశం తరపురన అద్భుత ప్రదర్శనను ఇచ్చి విశ్వవిజేతగా నిలిచిం దని, తమిళనాడురాష్ట్రం అమెకు రూ.కోటిరూ పా యల బహుమతి ఇవ్వటం జరిగిందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి మాట్లాడుతు నాలుగురోజులపాటూ నిర్వహించనున్న ఈ జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు నెల్లూరు ఆతిధ్యం ఇవ్వటం తమకు గర్వకారణమన్నారు. దేశంలోని వివిధ ప్రాం తాల నుండి వచ్చిన క్రీడాకారులు,క్రీడా సహ ఆహా యకులు, కోచ్‌లు, గ్రాడ్ మాస్టర్‌లకు ఎటువంటి అ సౌకర్యాలు కలుగకుండా అన్నీ చర్యలు తీసుకోవాల ని ఆదేశించటం జరిగిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం కూడా క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్దంచేసిందన్నారు. రానున్న రోజుల్లో నెల్లూరు జిల్లాను క్రీడా హబ్‌గా ఏర్పాటు చేసేందుకు తమ శక్తివంచన లేకుండా కృషిచేస్తా మన్నారు. జాతీయ అధ్యక్షులు రాకిబుల్ హుస్సేన్ మాట్లాడుతు 29వ ఫెడరేషన్ కప్ క్యారమ్స్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. నాలుగురోజులపాటూ జరుగనున్నఈ పోటీల్లో పాల్గొనేవారికి ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్నీ చర్యలు తీసుకోవ టం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ చంద్రశేఖ ర్‌రెడ్డి మా ట్లాడుతు ఈ పోటీల నిర్వహణకు తమ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పోటీలను లాంచనంగా ప్రారంభించారు. కాగా ఈ పోటీల ప్రారంబోత్సవం సందర్భంగా క్యారమ్స్‌సల విశ్వవిజేతలుగా నిలిచిన శ్రీనివాం (తెలంగాణా), ఖజీమా(తమిళనాడు), అర్జున్ అవార్డు గ్రహీత ఆంథోని, ఇదు హృధయమ్, వారి సహాయ కులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోఇంటర్నేషనల్ కార్యదర్శి విడి. నారాయ ణ, జాతీయసీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ నీరజ్ కుమార్, జాతీయ కార్యదర్శి భారతి నారా యణన్,రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్ జలీల్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గీతం విశ్వ విద్యాలయం ఆచార్యులు గౌతమ్‌రావు, మలిరెడ్డి కోటారెడ్డి పాల్గొన్నారు.




## భవిష్యత్తులో అబ్దుల్ అజీజ్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా..

**- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**నెల్లూరు రూరల్, జనవరి 5, ప్రభాతవార్త** భవి ష్యత్తులో అబ్దుల్ అజీజ్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిఆధ్వర్యంలో ఆదివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్‌కి ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవి చంద్ర, మాజీ ఎమ్మెల్యే సి.వి. శేషా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవి చంద్ర మా ట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయ కుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలను కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒక ఛాలెంజ్‌గా తీసుకొని 36వేల భారీ మెజారిటీతో గెలిచారన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఒక మంచి నాయకత్వం ఉన్న నియోజకవర్గం నెల్లూరు రూరల్ నియోజకవర్గం అని కొనియాడారు. తాను మేయర్ కావడానికి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కృషి చాలా ఉంది. అబ్దుల్ అజీజ్. 2024 ఎన్నికల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మళ్ళీ ఎమ్మెల్యేగా గెలవాలని కోరుకున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ అధికారం ఉన్నా, లేకు న్నా నిరంతరం ప్రజల్లో ఉండే వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒకే నియోజకవర్గం నుంచి 3 సార్లు ఎమ్మె ల్యేగా గెలవడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు.





## వైసిపి పార్టీ పటిష్టతకు కృషి చేయండి

**మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి**



**ఆత్మకూరు, జనవరి5,ప్రభాతవార్త:** ఆత్మకూరు ని యోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా కమిటీలో ఆత్మకూరు పట్టణానికి చెందిన మాజీ జ డ్పీటిసి సభ్యులు, మున్సిపల్ జెసిఎస్‌కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య యాదవ్ ఆత్మకూరు వైఎస్ ఆర్‌సిపి నాయకులతో కలసి నెల్లూరులోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే మేక పాటి విక్రమ్‌రెడ్డిని శాలువాలు, పుష్పగుచ్చాలతో స న్మానించారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడు తూ పార్టీకి చెందిన సంస్థాగత ఎన్నికల్లో భాగంగా చురుగ్గా అంకితభావంతో పనిచేసే నాయ కులను స్థానిక కేడర్ అభిప్రాయం ప్రకారం రాష్ట్ర , జిల్లా, నియోజకవర్గ , మండల స్థాయి పార్టీ అను బంధ విభాగాల్లో వివిధరకాల పదవులకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. నూతనంగా పార్టీ పదవులను తీసుకున్న నాయకులు ఆయా ప్రాంతా ల్లోని వైఎస్ ఆర్‌సిపి నాయకులను ,శ్రేణులను వైసిపి ప్రజా ప్రతి నిధులను సమన్వయం చేసుకొని ముందు కు పో వాలన్నారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగ డుతూ ముందుకు సాగాలని ఆయన కోరారు. ఆత్మ కూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నా యకులకు , కార్యకర్తలకు ,సోషల్‌మీడియా యాక్టివి స్టులకు ప్రభుత్వ పరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కొనేందుకు పార్టీ నూతన పాల కవర్గాలు సిద్ధంగా ఉండాలని విక్రమ్‌రెడ్డి కోరారు. నియోజకవర్గ పార్టీ క్యాడర్‌కు తాను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతానని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నెల్లూరుజిల్లా డాక్టర్ విభాగం అధ్యక్షులు డాక్టర్ ప్రణీత్, ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, ఆత్మకూరు రూరల్ వైఎస్ఆర్‌సిపి కన్వీ నర్ చిట్టమూరు జితేంద్రనాథ్‌రెడ్డి, సిండికేట్‌ఫార్మర్స్ సొసైటీ మాజీ చైర్మెన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, ఆత్మకూరు సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ ఎం.బాలఅంకయ్య, ఆత్మకూరు వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, చిల్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నుడా మాస్టర్ ప్లాన్‌లో బుచ్చి బైపాస్ చేర్చడం హర్షనీయం

**మూడు నెలలో మాస్టర్ ప్లాన్ తయారు చేయమని వీసి ఆదేశాలు**



**బుచ్చి జనవరి 5 ప్రభాతవార్త** నుడా మాస్టర్ ప్లాన్ 2041లో బుచ్చిరెడ్డిపాళెం బైపాస్‌రోడ్డును చేర్చడం హర్షనీయమని బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పలువురు నేతలు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నా రు. కాగులపాడు సమీపంలోని సబ్‌స్టేషన్ వద్ద నుండి బైపాస్‌రోడ్డు ప్రారంభం అయి టోల్‌గేట్ సమీపంలో ఎస్ఎస్ గార్డన్ రెస్టారెంట్ సమీపంలో (టోల్ గేటు వరకు) నిర్మాణం విషయం నుడా ఈమాస్టర్ ప్లాన్‌లో చర్చించడం జరిగింది. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాస్టర్ ప్లాను విషయం మున్సిఫల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు ప్రకటిం చడం అభినందనీయమని బుచ్చి నగరపాలక ప్రజ లు అంటున్నారు.మూడు నెలలో మాస్టర్ ప్లాన్ రూ పొందించాలని ఓ కన్సల్టెన్సీకి సూచించినట్లు వీసి సూర్యతేజ చెప్పడం హర్షనీయం. బుచ్చిరెడ్డిపాళెంకి బైపాస్‌రోడ్డు వస్తే రేబాల, చల్లాయ పాళెం, సాల్మాన్‌పురం, రేబాల తదితర గ్రామాలు కూడా భవిష్యత్తులో బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచా యితీలో విలీనమై భవిష్యత్తులో బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ మేజర్ మున్సిపాల్టీగా ఉద్భవించే అవకాశం ఉంది. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ ప్రజలు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బైపాస్‌రోడ్డుని స్వాగతిస్తున్నారు.

## గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, జనవరి05 ప్రభాతవార్త :** అల్లూరు రీసర్వే డిప్యూటి తహశీల్దార్ పఠాన్ వురూజ్ఇలాహి గృహప్రవేశ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆదివా రం కావలి పట్టణంలోని రాజీవ్ నగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. గృహాయ జమానిని ఆశీర్వదించారు. ఆయన వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావంకు తరలిన హిందూ బంధువులు



**వింజమూరు, జనవరి 5, ప్రభాతవార్త :** విజయవాడలో ఆదివారం జరిగిన హైందవ శంఖారావం బహిరంగ సభకు తరలి వెళ్లిన వింజమూరు హిందూ బంధువులు, హిందూ దేవాలయాలను రక్షించుకునేందుకు విజయవాడలో జరుగుతున్న బహిరంగ సభకు వింజమూరు నుండి 500 మంది హిందువులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కన్వీనర్ కందల మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత హిందువులదే, దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. హిందూ దేవాలయాల్లో హిందువులనే ఉద్యోగులుగా నియమించాలన్నారు. దేవాలయాల ఆస్తులను పరిక్షించే బోర్డు ఉండాలన్నారు. హిందువులపై జరిగే దాడులు ఆపాలన్నారు. హిందూ సంస్కృతీ సంప్రదాయాలను అనుసరించి దేవాలయాల్లో పూజలు నిర్వహించాలన్నారు. ఇవన్నీ జరగకుంటే ఈ ఉద్యమం ఇంతటితో ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో డేగ మదుయాదవ్, రమేష్, శార్వాణి, ఏడుకొండలు, మాల్యాద్రి ఉన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జొరబడిన గుర్తుతెలియని దుండగులు

**కావలి, జనవరి05 ప్రభాతవార్త :** కావలి పట్టణ రామ్మూర్తిపేటలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం కిటికీలు తీసి గుర్తుతెలియని దుండగులు లోపలికి ప్రవేశించినట్లు కాంగ్రెస్‌పార్టీ నాయకులు కావలి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారీ సంఖ్యలో హైందవ శంఖారావానికి తరలిన కందుకూరు వాసులు



**కందుకూరు, జనవరి 5, ప్రభాతవార్త :** విజయవాడలో ఆదివారం జరిగిన హైందవ శంఖారావానికి కందుకూరు నుండి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని తొలుత బస్సులకు జెండా ఊపి లాంఛనంగా వీహెచ్‌పీ బాధ్యులు, ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ తన్నీరు మల్లిఖార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సనాతన ధర్మం నేటికి ప్రపంచానికి దిశా నిర్ధేశం వహిస్తుందన్నారు. దేవాలయాల పరిరక్షణ, దేవాలయాల ఆస్తుల సంరక్షణ, ఈ దేశ సంస్కృతికి వారసత్వానికి వారధిగా ఉన్నటువంటి దేవాలయాలను స్వయం ప్రతిపత్తి వైపు నడిపించడమే హిందూ బంధువుల పరమోత్కృష్ట నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు, బీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, భాజాపా నేతలు, అసంఖ్యాకంగా పాల్గొని బెజవాడకు తరలివెళ్లారు.

## సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ఉలవపాడు, జనవరి 5, ప్రభాతవార్త** : సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉలవపాడు మండలంలోని అలగాయపాలెం గవర్నమెంట్ స్కూల్‌నందు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు డాక్టర్ రాజేష్ ఉప్పిరెట్ల, డాక్టర్ సుస్మిత జోరపల్లి పాల్గొని 100 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి ఉచితంగా తగిన మందులు అందజేశారు. ప్రతి నెలలో రెండు సార్లు మన ఉలవపాడు మండల మారుమూల గ్రామాల నందు మా సరయూస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని వైద్యులు రాజేష్ ఉప్పిరెట్ల తెలియజేశారు.

# ఘనంగా శ్రీ చెన్నకేశవస్వామి కొలుపుల ఉత్సవం

**వింజమూరు, జనవరి 5, ప్రభాతవార్త :** వింజమూరులోని జై భీమ్ నగర్ నందిలి అనుకుపల్లి వారి కుటుంబీకులు శ్రీ చెన్నకేశవస్వామి వారి కొలుపుల ఉత్సవాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. పలనాటి వీర విద్యా వస్తులు కిన్నెర సింహ్యాద్రి ఆధ్వర్యంలో ఈ కొలుపుల వేడుకలను నిర్వహించారు. అలనాటి బ్రహ్మనాయుడు పలనాటి నాగమ్మ 66, వీరనాయకులు 77 పోటు మాన్యులు ఆనాటి కారంపూడి యుద్దభూమిలో మరియు మాచర్లలో మొదలుపెట్టి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి అంకాల పరమేశ్వరి కళ్ళే పోతురాజు వేడుకలకు అలనాడు బ్రహ్మనాయుడు పెట్టిన ఆచార పరంపరగా కృతత్రేతా ద్వాపర కలియుగములందు పాటింపబడుతున్నాయని ఆయన తెలిపారు. అదే పరంపరలో ఆదివారం వింజమూరులోని జై భీమ్ నగర్ నందు అనుకుపల్లి వారి ఇట కొలుపుల మహోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బోడవాడ దేవుడు కొండాపురం దేవుడు వింజమూరు దేవుళ్ళను ప్రత్యేకంగా తీసుకువచ్చి వారిని అలంకరించి కొలుపుల మండపం వద్దకు మేళతాళాలతో మంగళ వాయిధ్యాలతో తీసుకువెళ్లారు. అక్కడి నుండి చెన్నకేశవస్వామి భక్త బృందంతో జై భీమ్ నగర్ లోకి ప్రవేశించి ఆ కాలనీ నందు గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి కార్యక్రమ సందర్భంగా స్వామి సేవకులు సేవలు చేశారు. ఆ సేవలకు భక్తులు ఆనంద పరవశులయ్యారు. స్వామివారు చిరు



మందహాసంతో భక్తులను కటాక్షిస్తూ ముందుకు సాగారు. ఆయా కర్పూరం చెల్లించి స్వామివారి కరుణ కటాక్షములకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పథకాన్ని నిలిపివేస్తామనడం అన్యాయం కావలి వుమెన్‌ఫోర్స్ నేతలు

**కావలి, జనవరి05 ప్రభాతవార్త :** ఆరోగ్యశ్రీ పథకాన్ని నిలిపివేస్తామనడం ఆంద్రప్రదేశ్ స్పెషల్ ఆసుపత్రుల సమాఖ్య ప్రకటించడం అన్యాయమని కావలి వుమెన్‌ఫోర్స్ మహిళానేతలు తెలిపారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో వుమెన్‌ఫోర్స్ కన్వీనర్ విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలికొండ శారద, టి.సుజాత, ఖుష్రా, మాకినేని అరుణ, తెలనాకుల విద్యావతి, తదితరులు పాల్గొని మాట్లాడారు. వెంటనే ప్రభుత్వం వైద్యశాలల బకాయిలు చెల్లించి పేదలను ఆదుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ - ఈహెచ్‌యస్ సేవలను సోమవారం నుండి బంద్ చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల సమాఖ్య విజయవాడలో జరిగిన సమావేశంలో ప్రకటించడం పేద, బడుగు జీవులకు తీరని అన్యాయమన్నారు. ప్రభుత్వాలు ఈ వైద్యశాలలకు చెల్లించాల్సిన 3వేల కోట్ల బకాయిలను చెల్లించమని అడిగితే బడ్జెట్‌లేదని చెబుతూ స్పష్టమైన హామీ ఇవ్వడంలేదని వారు చెబుతున్నారన్నారు. ఎన్‌టిఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌లను కొనసాగించలేమని వాటిని బంద్ చేయక తప్పదని ఈ సమావేశంలో వారు చెప్పడం పేదలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. పేద, బడుగువర్గాల అనారోగ్య సమస్యలను ఉచితంగా పరిష్కరించి వారి జీవితాలలో వెలుగు నింపాలని కోరారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఈ పథకాలకు అయ్యే ఖర్చును ఆయా వైద్యశాలలకు ప్రభుత్వమే చెల్లిస్తుంది. అయితే, గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఈ చెల్లింపులపై నిర్లక్ష్యం వహించడం విచారకర మన్నారు. తమ తొందరపాటు నిర్ణయాన్ని నెట్‌వర్క్ ఆసుపత్రులు వెనక్కి తీసుకునేలా, ఎన్‌టిఆర్ వైద్యసేవ బకాయిలు చెల్లించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ ఉచిత వైద్యసేవలు కొనసాగేలా చర్యలు చేపట్టాలన్నారు. పేదలపక్షాలన నిలబడి న్యాయం చేయాలన్నారు.

# అబ్దుల్ మస్తాన్‌ని పరామర్శించిన చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు రూరల్, జనవరి 5, ప్రభాతవార్త** : ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యానికి గురైన 42 వ డివిజన్ వైసిపి నాయకులు అబ్దుల్ మస్తాన్ నెల్లూరులోని వారి నివాసానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డివెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మస్తాన్ ఆరోగ్య పరిస్థితి గురించి చంద్రశేఖర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అబ్దుల్ మస్తాన్ త్వరగా కోలుకొవాలని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. చంద్రశేఖర్ రెడ్డి వెంట ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేనీ, వైసీపీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు సిద్ధిక్, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు నాగార్జున, వైసిపి జిల్లా పార్టీ కార్యదర్శి జహీద్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం

**కోవూరు, జనవరి 5ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేకించి ప్రభుత్వ ఉపాధ్యాయుల విషయంలో తప్పు చేస్తుందని, ఐదవ తేది గడుస్తున్నా నేటికీ జీతాలు రాక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. తిరుమలయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ జనవరి 5వ తేది గడుస్తున్నా ఉపాధ్యాయులకు జీతాలు రాక బ్యాంకులకు సమాయానికి కిస్తీలు కట్టలేక పరపతిని పోగొట్టుకుంటున్నారన్నారు. మార్పు కోరుకుని కోటి ఆశలతో గత ప్రభుత్వం అధికారం కోల్పోయి కూటమి ప్రభుత్వం ఏర్పడడంలో ఎవరు అవునన్నా కాదన్నా ఉపాధ్యాయులు కీలకపాత్ర వహించా రన్నారు. జీతభత్యాల విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. జీతాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు అయితే వద్దనుకున్నామో అవే ప్రస్తుతం కొనసాగుతుందన్నారు. ఇది ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. ఉద్యోగుల్లో ఒకసారి వ్యతిరేకత వస్తే అది ఓటు రూపంలో మారేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చిరుద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.



# క్రీడల పై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**వెంకటాచలం, జనవరి 5, ప్రభాతవార్త:** క్రీడల్లో మానసిక విల్లాసం తో పాటు శారీరిక దృడత్వం కలిగి ఉంటారని విద్యార్థి దశ నుంచి క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని బి సి గురుకుల పాఠశాల సెక్రటరీ ఏ.కృష్ణమోహన్ సూచించారు. మండల పరిది లోని గొలగమూడి మహాత్మా భాయ్ పూలే బిసి గురుకుల పాఠశాలలో 2024-25 సంవత్సరానికి జోనల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి సి గురుకుల పాఠశాల సెక్రటరీ ఏ.కృష్ణమోహన్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికలు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తే రాష్ట్ర స్థాయి లో అనేక క్రీడా పోటీలు ముందు నిలిస్తున్నారన్నారు. గెలుపోటములు సర్వ సాధారణమని పట్టుదల, స్వయం కృషితో తమ ఎంచుకున్న క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తే క్రీడల్లో రానిస్తారన్నారు. ప్రతి గురుకుల పాఠశాలలో బాలికలు క్రీడల పై ప్రత్యేక శ్రద్ధ వహించి తమదైప శైలిలో క్రీడల్లో రానించారన్నారు. ఈ సందర్భంగా 800 మీటర్స్ పరుగు పందెం, 100 మీటర్స్, షాట్ పుట్, లాంగ్ జంప్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసి గురుకుల పాఠశాల డిప్యూటి సెక్రటరీ సి. మాధవయ్య, కొండల్ రావు మరియు ఇతర పాఠశాల ప్రధానో పాధ్యాయులు మరియు క్రీడాకారులు కన్వీనర్ వి.వి ప్రసాద్ గారు విజయవంతంగా నిర్వహించారు. 8 బిసి గురుకుల పాఠశాలలకు సంబంధించిన బాలికలు ఈ క్రీడా పోటీలలో పాల్గొన్నారు.



## అబ్దుల్ అజీజ్ ఆత్మీయ సన్మాన సభకి భారీ బైక్ ర్యాలీ

**నెల్లూరు రూరల్, జనవరి 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ ఆత్మీయ సన్మాన సభకి భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.





## హైందవ శంఖారావంకు బయలుదేరిన బీజేపీ నేతలు



**కోవూరు, జనవరి 5ప్రభాతవార్త :** విజయవాడలో ఆదివారం జరిగిన హైందవశంఖారావంకు కోవూరు మండలం నుంచి బీజేపీ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఐదు బస్సులు బయలుదేరాయి. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు పోలిశెట్టి వెంకటసుబ్బారావు, నేతలు గాదిరాజు చక్రవర్తి, మొలకల శ్రీనివాసులురెడ్డి, అశోక్‌రెడ్డి, హరేరామ హరేకృష్ణ ఇనమడుగు ఆశ్రమం పెద్దలు తదితరులు ఉన్నారు.

## సీపీఎం మహాసభలు విజయవంతం చేయాలి



**కోవూరు, జనవరి 5ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 27వ మహాసభలు నెల్లూరు జిల్లాలో జరగనున్నా యని, వాటిని జయప్రదం చేయాలని కోరుతూ సీపీఎం జిల్లా నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు ఆదివారం కోవూరు మండలం పాటూరు, పోతిరెడ్డిపాలెం, పడుగుపాడు గ్రామాల్లో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదిన జరిగే ఈ బహిరంగ సభ , ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పజల నుంచి విరాళాలు సేకరించారు. నేతలు శేషయ్య, బుజ్జయ్య, పెద్దబ్బయ్య, విజయ కుమార్, రమణయ్య, భోగేశ్వరరావు, చాన్‌బాషా, తదితరులు ఉన్నారు.

## తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు



**కోవూరు, జనవరి 5ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీలుగా, కేడీలుగా అనుమానితులుగా రికార్డుకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సత్ప్రవర్తనతో ముందుకు సాగకపోతే అటువంటి వారిపై చర్యలు తప్పవని హెడ్‌కానిస్టేబుల్ రషీద్ హెచ్చరించారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రౌడీమేళా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వివిధ కారణాల మూలంగా ఇటువంటి ముద్ర పడిన వారు తమ తీరును మార్చుకుని సన్మార్గంలో ముందుకు సాగాలన్నారు. లేనిపక్షంలో అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు.

## ఉదయగిరి పైపులైన్లకు మరమ్మత్తులు



**ఉదయగిరి, జనవరి 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని వాల్మీకి బోయ వీధిలో కొద్ది రోజులుగా పైపులైన్లు మరమ్మత్తులకు గురై నీరు వృధాగా పోతుంది. స్థానికుల ఫిర్యాదుతో సర్పంచ్ సామ్రాజ్యం ఉప సర్పంచ్ ముత్తుజా హుస్సేన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఈవో కరిముల్లా ఆధ్వర్యంలో మంచినీళ్ల ట్యాంకు చెడిపోయినందున కొత్త ట్యాంకును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఉప్పుటూరి శ్రీను, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజ్జంపల్లిలో సీపీఎం కరపత్రాలు పంపిణీ



**ఉదయగిరి, జనవరి 5, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని బిజ్జంపల్లి ఎస్సీ కాలనీ నందు ఆదివారం పీపీఎం నాయకులు కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో జరిగే 27వ సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఈ సభలకు ఉదయగిరి ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్వర్ ఫరీద్ భాష, బాలకృష్ణ, మంద శ్రీనివాసులు, మందా రమణయ్య, మాలిక్ కోడి రమణయ్య, వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో పలువురిపై దాడి చేసిన ఆవు మృతి



**ఉదయగిరి, జనవరి 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని బాలాజీ నగర్ పంచాయ బస్టాండ్‌లో హల్చల్ చేసిన ఆవు గత అర్ధరాత్రి మృత్యువాత పడింది. శనివారం ఉదయం నుంచి ఆవుల పలువురిపై దాడి చేసిన ఘటన తెలిసిందే. అయితే ఆదివారం తెల్లవారే సరికి ఆవు అటవీశాఖ కార్యాలయం సమీపంలోని కాలువలో విగత జీవిగా పడి ఉంది. గమణించిన స్థానికులు పంచాయతీ సిబ్బందికి సమాచారం చేరవేయడంతో ఆవును అక్కడ నుంచి తరలించారు.

## ఆదరణ కేంద్రంలో భీమ హనుమంతరావు వర్ధంతి వేడుకలు




**బిట్రగుంట జనవరి 5 ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణకేంద్రంలోఆదివారం భీమ్ హనుమంతరావు వర్ధంతి సందర్భంగా అనాధలకు భోజనం, బట్టలు, నిత్యావసరవస్థువులు హనుమంతరావు కుమారుడు శివకుమార్ కోడలు వనజ అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ హనుమ ంతరావు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేసినందుకు దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయితేజ, వనిత, సుమంత్, మానస తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వేధింపులకు గురిచేస్తున్నా పోలీసులు పట్టించుకోకపోవడం దారుణం..!




**కావలి, జనవరి 5 ప్రభాతవార్త :** తనను మానసిక వేధింపులకు గురిచేస్తున్న వ్యక్తిపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని దళిత మహిళ విఓఏ రావూరు వెంకటరమణమ్మ ఆవేదన వ్యక్తంచేశారు. దళితులంటే ఇంత చిన్నచూపా.. అని ఆమె ప్రశ్నించారు. కావలి రైల్వేరోడ్డులోని జర్నలిస్ట్‌క్లబ్‌లో ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ జిల్లా అద్యక్షుడు గాలి వేణుగోపాల్, జిల్లా ఉపాద్యక్షుడు దానం మాల్యాద్రిలతో కలిసి ఆమె ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె తనకు జరిగిన అన్యాయంపై వాపోయారు. దగదర్తి మండలం చెన్నూరు పంచాయితి సిద్దారెడ్డిపాళెం గ్రామానికి చెందిన తాను 2012వ సంవత్సరంనుంచి విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ (విఓఏ)గా పనిచేస్తున్నానన్నారు. ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి తమ పంచాయితీపరిధిలోని తిమ్మారెడ్డిపాళెంకు చెందిన పాపనబోయిన మల్లికార్జునరెడ్డి గత కొద్దిరోజులుగా తనను రకరకాలుగా మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. పోలీసుస్టేషన్‌లో అతనిపై ఫిర్యాదు చేశానన్నారు. గత నెల 28వ తేది ఎఫ్.ఐ.ఆర్ చేసి అతనిపై ఎటువంటి చర్యలు పోలీసులు చేపట్టలేదన్నారు. జరిగిన విషయాన్ని పెద్దలతో చర్చించి జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశానన్నారు. మల్లికార్జునరెడ్డి ఇప్పుడుకూడా తనను అడ్డుకుంటూ కులంపేరుతో దూషిస్తున్నాడని ఆమె వాపోయారు. అతనివల్ల తనకు ప్రాణహాని ఉందని అధికారులు స్పందించి తక్షణమే న్యాయంచేయాలని కోరారు. తనకు న్యాయం జరగకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లను కలిసి తనపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులపై తెలియచేస్తామన్నారు. ఈ సమావేశంలో బాపట్ల రాము, తదితరులు పాల్గొన్నారు.

## గౌడసంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కావలిరూరల్, జనవరి 5 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ శాశనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కావలి డివిజన్ గౌడసంఘం క్యాలెండర్‌ను కావలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంనందు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడసంఘం నేతలు ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి పూలబొకేను అందచేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి గౌడసంఘం నేతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ గౌడసంఘం అద్యక్షులు పంది పెనుగొండయ్య, ప్రధానకార్యదర్శి సురగాని బ్రహ్మయ్యగౌడ్, కావలి డివిజన్ కార్యదర్శి ఉప్పాల శ్రీనివాసగౌడ్, పట్టణ అద్యక్షులు తుళ్లూరు శ్రీనివాసగౌడ్, ప్రధాన కార్యదర్శి తిరగాబత్తిన సురేష్‌గౌడ్, కావలి మండల గౌడసంఘం అద్యక్షులు తుళ్లూరు వెంకటరమణయ్యగౌడ్, ప్రధానకార్యదర్శి జంపాని పరమేశ్వరరావుగౌడ్, ప్రచారకార్యదర్శి సందు భరత్‌గౌడ్, పరుచూరు మాలకొండలరావుగౌడ్ కావలి డివిజన్ గౌడసంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గతంలో చేసిన అవినీతిని బట్టబయలు చేస్తాం



**వెంకటాచలం, జనవరి 5, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతి అక్రమాలను వెలికి తీసి ప్రతి పైసా తో సహా తిరిగి చెల్లిస్తాం అని మండల టీడీపీ అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనికేపల్లిలో సర్కార్ తోపు కింద ఉన్న రూ.3 కోట్లు విలువ చేసే 4.97 ఎకరాలను ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నాడు గొలగమూడిలో చాకలి చెరువు కింద ఉన్న 20 ఎకరాల చెరువు పోరంబోకు భూమిని ఆక్రమించుకుని అక్రమంగా లేఆవుట్ వేసి అమ్మేశాడు ఆక్రమించుకొని లేఆవుట్ వేసి అమ్మేసిన 20 ఎకరాల విలువ దాదాపు రూ.20 కోట్లకు పైగానే ఉంటుంది జగనన్న లేఆవుట్ పేరుతో కాలనీలు నిర్మిస్తామని చెప్పి ఇసుక, సిమెంట్, కమ్మి దొబ్బేశాడు చివరకు రూ.2 కోట్ల రూపాయల బిల్లులు స్వాహా చేశాడు... బేస్మెంట్ కూడా కట్టలేదు జగనన్న లేఆవుట్ లెవలింగ్ పేరుతో రూ.కోటి రూపాయలకు పైగానే నొక్కేశాడు ఇలా చెప్పుకుంటూ పోతే గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన అవినీతి చిట్టా చాలానే ఉంది అధికారాన్ని అడ్డం పెట్టుకుని రీ సర్వే పేరుతో భూ అక్రమాలకు పాల్పడ్డాడు రెవెన్యూ రికార్డులు పరిశీలిస్తే అవినీతి బాగోతం బయటపడుతుంది గత వైసీపీ ప్రభుత్వంలో రికార్డులను తారుమారు చేసి ప్రభుత్వ భూములను ఆక్రమించేశాడు అనికేపల్లిలో చేసిన అవినీతి లీలలకు అడ్డు అదుపే లేదు గుడి, బడి, చర్చి, ప్రభుత్వ బంగ్లాలు కాదు కదా.. చివరకు తాగేందుకు ఉన్న బావులను సైతం ఆక్రమించేసి చుట్టూ కంచెలు వేసుకుని సాగు చేసుకుంటున్నాడు గత వైసీపీ ఐదేళ్లలో ఒకటి, రెండు కాదు. చేసిన అవినీతి, అక్రమాలకు లెక్కేలేదు వైసీపీ నేత చేసిన భూ ఆక్రమణలు ఒక్కొక్కటిగా వెలుగులోకి తెస్తాం గత అధికారాన్ని అడ్డం పెట్టుకుని టీడీపీ నేతలు, కార్యకర్తలు, సానుభూతిపరులపై లెక్కలేనన్ని అక్రమ కేసులు బనాయించావు టీడీపీ నేతలు, కార్యకర్తలు, సానుభూతిపరులపై దాడులు, అరాచకాలు, దౌర్జన్యాలు చేయించావు వాళ్లందరి ఉసురు నీకు తగులుతుంది గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అనికేపల్లి వైసీపీ నేత చేసిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తూ పగటి కలలు కంటున్నాడు నీ అవినీతి, అక్రమాలను ఒక్కొక్కటిగా కక్కిస్తాం.. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను తిరిగి ప్రభుత్వానికి అప్పగిస్తాం నీ అవినీతి, అక్రమాల బాగోతం బట్టబయలు చేసి జైలుకు పంపిస్తాం... అవసరమైతే నీ అవినీతి, అక్రమాలు తీయడంలో మేము కూడా జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాం.

## జనవిజ్ఞాన వేదిక- క్యాలెండర్ ఆవిష్కరణ

**ఉదయగిరి, జనవరి 5, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గడ్డంవారిపల్లి పాఠశాల నందు ఆదివారం జనవిజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజానీకం లో శాస్త్ర విజ్ఞాన ప్రచారం, శాస్త్రీయ ఆలోచన దృక్పథం అభివృద్ధి పరుచుట, మూఢనమ్మకాలు, చాందస్స వాదనలను నిర్మూలించుటకు విస్తృత ప్రచారం, ప్రకృతి సహజంగా లభించే పోషకాల అవగాహన, జీవవైవిధ్యం కాపాడటం, పర్యావరణ పరిరక్షణ, శాస్త్ర పరిశోధనలను ప్రోత్సహించడం ఈ లక్ష్యాలతో ముందుకు వెళ్లే వేదిక జనవిజ్ఞాన వేదిక అని ఉపాధ్యాయులు కరిముల్లా హుస్సేన్ ఆవిష్కరించారు.

## ధనుర్మాసంలో ప్రత్యేక పూజలు

**వింజమూరు, జనవరి 5, ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలోని తిరుమల నగర్‌లో వెలసి ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గోదాదేవి అమ్మవారికి శ్రీకృష్ణ భగవానునికి తిరుప్పావై సేవలు ప్రతినిత్యం జరుగుతున్నవి. అందులో భాగంగా ఆదివారం ఉభయ దాతలుగా వెలుగోటి మధు, వారి ధర్మపత్ని వనజ, కుమారుడు పార్థివేష్, కుమార్తెలు సుజిత, నిఖిత వ్యవహారించారు. ముందుగా దేవస్తానంలో సుగంధ భరితమైన విశేష పూలఅలంకరణతో దేవతామూర్తులను అలంకరించెను. పై కార్యక్రమానికి దేవస్థాన ప్రధాన అర్చకులు తిరుమల ఆచార్యుల వారు స్వామివార్లకు ప్రత్యేక పూజలు గావించెను. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు గావించారు. పై కార్యక్రమానికి దేవస్థాన ధర్మకర్తలు అయినటువంటి కాసా రఘవరెడ్డి, వారి కుమారులు రఘునాథ్‌రెడ్డి, రవీంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులు పర్యవేక్షించారు.

## స్త్రీ విద్యా ప్రదాయిని సావిత్రిబాయి పూలే




**కందుకూరు, జనవరి 5, ప్రభాతవార్త :** కందుకూరులోని బీసీ బాలికలహాస్టల్‌లో బహుజన రిసోర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీటీఏ జిల్లా మహిళ కార్యదర్శి ఏ.అరుణకుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి స్త్రీ హక్కుల కోసం మహిళా విద్య కోసం విశేషంగా చేసిన కృషి ఫలింగానే నేడు మహిళలు చదువులోనూ ఉద్యోగాల్లోనూ వ్యాపారంలోనూ రాజకీయంలోనూ సమస్థ రంగాల్లో రాణిస్తున్నారని ఆమె పోరాటమే మహిళల అభివృద్ధికి పునాది అయ్యిందని తెలిపారు. డివిజన్ మహిళా కార్యదర్శి సుభాషిణి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆమె భర్త మహాత్మాజ్యోతిరావు పూలే ఇద్దరు కలిసి పేద ప్రజల కొరకు విద్యాలయాలు అనాధాశ్రమాలు వృద్దాశ్రమాలతో పాటు విద్యలేనందున విజ్ఞానం లేకుండా పోతుందని దాని వలనే ప్రజలు వెనుకపడుతున్నారని భావించి అనేక విజ్ఞాన కేంద్రాలు స్థాపించి నడిపించారని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు షర్మిలమాట్లాడారు. అనంతరం హింధీ ఉపాధ్యాయురాలు సమత రైటింగ్ ఫ్యాడ్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయురాలు సమతాని హాస్టల్ హెచ్‌డబ్ల్యూఓ హుస్సేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓ మునంగి రమేష్, మహిళా కార్యదర్శులు మంగమ్మ, కవిత, సుకన్య, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్లా, కరేటి వెంకటేశ్వర్లు, మోహన్‌రావు పాల్గొన్నారు.

## సంగం నుండి హైందవ శంఖారావానికి



**సంగం జనవరి 1 ప్రభాతవార్త :** సంగం నుండి హైందవశంఖారానికి హిందూబందువులందరు పెద్దఎత్తున తరలి వెళ్లారు. సంగం మండలం నుండి బస్సులో హైందవశంఖారానికి బయలు దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హిందూ బందువులందరు పెద్దఎత్తున కలిసే ఈకార్యక్రమానికి వెళ్ళడం ఆనందంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు.

## హైందవ శంఖారావంకు తరలిన హిందూ బంధువులు



**వింజమూరు, జనవరి 5, ప్రభాతవార్త :** విజయవాడలో ఆదివారం జరిగిన హైందవ శంఖారావం బహిరంగ సభకు తరలి వెళ్లిన వింజమూరు హిందూ బంధువులు, హిందూ దేవాలయాలను రక్షించుకు నేందుకు విజయవాడలో జరుగుతున్న బహిరంగ సభకు వింజమూరు నుండి 500 మంది హిందువులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కన్వీనర్ కందల మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత హిందువులదే, దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. హిందూ దేవాలయాల్లో హిందువులనే ఉద్యోగులుగా నియమించాలన్నారు. దేవాలయాల ఆస్తులను పరిక్షించే బోర్డు ఉండాలన్నారు. హిందువులపై జరిగే దాడులు ఆపాలన్నారు. హిందూ సంస్కృతీ సంప్రదాయాలను అనుసరించి దేవాలయాల్లో పూజలు నిర్వహించాలన్నారు. ఇవన్నీ జరగకుంటే ఈ ఉద్యమం ఇంతటితో ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో డేగ మదుయాదవ్, రమేష్, శార్వాణి, ఏడుకొండలు, మాల్యాద్రి ఉన్నారు.

## కావలిజోన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**కావలిరూరల్, జనవరి 5 ప్రభాత వార్త** విక్రమసింహపురి యూనివర్సిటి కావలి కళాశాలనందు కావలిజోన్ క్రికె ట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఘ నం గా ప్రారంభించడం జరిగింది. ఈ టో ర్నమెంట్‌కు ముఖ్య అతిధిగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ పా ల్గొని టోర్నమెంట్‌ను ప్రారంభించి మా ట్లాడారు. ప్రతి ఒక్కరికి క్రీడలు అనేవి ఆరోగ్యంగా ఉండడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అదే విధంగా ఓటమిలో కూడా కృంగిపోకుండా విజయాన్ని ఎలా చేరుకోవాలని నేర్పిస్తుందని తెలియచేశారు. యూనివర్సిటీకి మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. ఈ టోర్న మెంట్‌లో మొదటగా కావలి శ్రీసాయి డిగ్రీకళాశాల జట్టు మరియు కావలి శ్రీ చైతన్య డిగ్రీకళాశాల జట్టు తలపడగా శ్రీచైతన్య కళాశాల జట్టు విజయం సాధించడం జరిగింది. అనంతరం కావలి విక్రమసింహపురి యూనివర్సిటి జట్టు మరియు శ్రీచైతన్య డిగ్రీ కళాశాల జట్టు తలపడగా కావలి విక్రమసింహపురి జట్టు విజయం సాధించడం జరిగింది. టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ ప్రసాద్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరి సిహెచ్ మణికంత, పి.డిలు శ్రీనివాసులు, తిరుపాలు, బ్రహ్మయ్య మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## షాలువాజ్‌కు నివాళులర్పించిన కావలి ఎమ్మెలే



**కావలి, జనవరి 5 ప్రభాతవార్త** కావలి పట్టణం లోని 8వ వార్డుకు చెందిన తెలుగుదేశంపార్టీ కుటుంబసభ్యురాలు షేక్.షాలువాజ్ మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదివారం ఆమె నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని దర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలి పారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టిడిపి పట్టణమహిళాఅధ్యక్షురాలు అర్షియాబేగం, పాల్గొన్నారు.

## సబ్సిడీతో ఆటోలు



**నెల్లూరు, జనవరి 5, ప్రభాతవార్త -వైద్యం** ఆటో డ్రైవర్ల సుస్థిర ఆదాయ కల్పనే లక్ష్యంగా సబ్సిడీతో ఆటోలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందిస్తున్నాడని, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాసంలో తెలుగు నాడు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు పూటగడవడమే కష్టంగా ఉండేదని, పోలీసులు, రవాణా శాఖాధికారులు కేసులు రాసి వేధించేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా చర్యలు తీసుకున్నామని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. ట్రాఫిక్ రూల్స్‌కు విరుద్దంగా ఎవ్వరు ప్రవర్తించొద్దని, అన్ని పత్రాలను వాహనంలోనే ఉంచుకోవాలన్నారు. తెలుగునాడు ఆటో వర్కర్స్ యూనియన్ క్రమశిక్షణకు మారుపేరని కొనియాడారు. వారికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. దళిత ఆటోడ్రైవర్ల సుస్థిర ఆదాయ కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు సబ్సిడీ రూపంలో రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు 4074ఆటోలను అందజేస్తున్నట్లు తెలిపారు. ముప్పై వేలు డౌన్ పేమెంట్ కడితే.. మూడు లక్షల రూపాయల విలువైన ఆటోను ఇంటికి తెచ్చుకోవచ్చన్నారు. టీడీపీ నేత కువ్వారపు బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోటంరెడ్డిని యూనియన్ నేతలు ఘనంగా సన్మానించారు. కువ్వారపు బాలాజీ, నాగేంద్ర, నగర అధ్యక్షులు చప్పిడి వెంగయ్య, నగర కార్యదర్శి ప్రసన్న కుమార్, నగర కోశాధికారి అన్నం చంద్రశేఖర్, మునుస్వామి,శ్యామ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యకర్తల ఆత్మీయ సమావేశ ఏర్పాట్లు పరిశీలన



**వింజమూరు, జనవరి 5, ప్రభాతవార్త** వింజమూరులోని ఎస్వీ కన్వెన్షన్ హాల్ వద్ద 8వ తేదీన జరగనున్న తెలు గు దేశం కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు వీపీఆర్ ఫౌం డేషన్ ఓఎస్‌డీఏ పెంచల్ రెడ్డి ఫౌండేషన్ సిబ్బందితో కలిసి ఏర్పాట్లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా వీపీఆర్ ఫౌండేషన్ సైకిళ్ల పంపిణీ ఇన్‌ఛార్జ్ వి.విశ్వం మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన సొంత నిధులను వెచ్చించి నియోజకవర్గ స్థాయిలో 140 మంది దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఒక్కొక్క సైకిల్ సుమారు 40 వేల రూపాయలు విలువ ఉంటుందని, ఇది 35 కిలో మీటర్ల వేగంతో నడుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోవూరు నియోజకవర్గంలోని దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశామని, ఇది రెండవదిగా వింజమూరులో త్వరలో పంపిణీ చేస్తామన్నారు. నియోజకవర్గంలోని ఏ ఒక్క దివ్యాంగులు కూడా నడవలేని పరిస్థితిలో ఉండకూడదని ఎంపీ ఆలోచనగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏ ఎంపీ కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయలేదనే విధంగా మన ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఆలోచనగా ఉందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆయన మనసులో మరో బృహత్తర కార్యక్రమం త్వరలో అమలుకు రానుందన్నారు. నియోజకవర్గంలోని అంగవైకల్యం కలిగిన వారికి కృత్రిమ అవయవ పరికరాలను అందించే ఏర్పాటు చేస్తున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా మరో బృహత్తర కార్యక్రమానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారన్నారు. ఆయన హయాంలో పేద వర్గాలకు అన్ని రకాల సహాయం చేసేందుకు తనదైన శైలిలో ప్రణాళికను రూపొందిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం కోసం శుద్ధి జల యంత్రాలను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని పేద ప్రజలకు సేవలు చేయాలని లక్ష్యంతో ఆయన ముందుకు అడుగులు వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఫౌండేషన్ సిబ్బంది వింజమూరు మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, నీలం పెరుమాళ్ళ సుబ్బరాయుడు, పి.అంకయ్య, గోసు మహేష్ తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,జనవరి5,ప్రభాతవార్త:** ఏఎ స్పేట మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సందాని కుమార్తె వివాహం నెల్లూరులోని కెవికె కళ్యాణమం డపంలో ఆదివారం జరిగింది. ఆ్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెలే ఓయ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఈ వివాహ వేడు కలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాభినందనలు తెలిపారు. ఈయన వెంట నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టుకు దిక్కెవ్వరు..?



**ఉదయగిరి,జనవరి 5,ప్రభాతవార్త** ఉదయగిరి ఐసీడీఎస్ ప్రా జెక్టు కార్యాల యంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి సీడీపీఓ లేకపోవడంతో వెనుతిరగాల్సి వస్తుందని పలువురు వాపోయారు. గతంలో మూడు నెలలు ఆ తర్వాత మరో రెండు నెలలుగా ఆ ప్రాజెక్టులో సీడీపీఓ పోస్టు ఖాళీగాఉంది. సీడీపీఓ లేక పోవడంతో ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు చెల్లించాల్సిన బిల్లులు జాప్యంకావడం దీంతో పాటుజీసీపీ సంతకాలకోసం వచ్చిన లబ్ధిదారులు ఇక్కట్లకు గురవుతున్నారు.




## మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలను కలిసిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు



**వింజమూరు, జనవరి 5, ప్రభాత వార్త** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన జిల్లా కమిటీలో నెల్లూరు జిల్లా ఉపాధ్య క్షులుగా ఎన్నికైన పల్లాల కొండారెడ్డి తన అనుచరులతో కలిసి ఆదివారం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ మీరు నాపై విశ్వాసంతో ఈ పదవి ఇచ్చినందుకు మీ నమ్మకం ఒమ్ము కాకుండా పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానని తన సహచరులతో కలిసి ముందుకు అడుగేస్తానని, అదేవిధంగా రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి తీవ్రంగా కృషి చేయాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు పల్లాల ప్రసాద్‌రెడ్డి, గోపిరెడ్డి రమణారెడ్డి, మద్దూరి చిన్ని కృష్ణారెడ్డి, మద్దూరి బాలకృష్ణారెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, చెరుకూరి మస్తాన్, కొండలరావు, మద్దూరి చంద్రశేఖర్‌రెడ్డి, కాటం బోగిరెడ్డి, ఓబుల్, ఉప్పరపల్లి సిద్దంరెడ్డి రాజారెడ్డి ఇతర కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అసోసియేషన్ అధ్యక్షులకు సన్మానం



**కోవూరు, జనవరి 5ప్రభాతవార్త :** రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులుగా గెలిచిన వై. విజయశంకర్‌రెడ్డిని జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన ఇనమడుగు ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఐ. రమేష్‌బాబును ఆదివారం ప్రత్యేకంగా అభినందిం చారు. నెల్లూరు జిల్లా నుంచి రాష్ట్ర కార్యవర్గంలో వై. విజయశంకర్‌రెడ్డి, రమేష్‌బాబుకు ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా పుష్పగుచ్ఛంతో అభినందించారు.

## పడుగుపాడు దేశంలో ఇరువర్గాల పోరు ..ఫ్లెక్సీల చించివేత



**కోవూరు, జనవరి 5ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పం చాయతీలో తెలుగు దేశంలో ఇరు వర్గాల పోరు రోజురోజుకు రాజుకుంటోంది.ఎన్నికల అనంతరం అనేక సార్లు ఇరువర్గాల మధ్య ఘర్షణవాతావరణంపడడం, దీనికి సంబంధించి ఇటీవల జరిగిన అభి నందనసన్మానసభలో కోవూరు ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డి ఇరువర్గాలు కలసి పోవాలని, ఈవిధంగా ఉంటే పార్టీకి ఇబ్బంది అని చురకలు కూడా వేశారు. అయినా కూడా ఇరువర్గాల్లో ఎటువంటి మార్పు రాకపోవడం గమనార్హం, తాజాగా చంద్రమౌళినగర్‌కు చెందిన టీడీపీ వర్గీయులు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పడుగు పాడు ప్రాంతంలో పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీని శనివారం అర్థరాత్రి మరో వర్గం చించివేసింది. ఈ మేరకు చంద్రమౌళినగర్‌కు చెందిన వై. సుగుణమ్మ, దీనిని సంబంధించి ఆదివారం కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తాము సమ్వయనం పాటిస్తున్నా ఆ వర్గీయులు తమను ఇబ్బందులు పెడుతూనే ఉన్నారని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## మాజీ మంత్రికి పట్టు వస్త్రాలు అందజేత వైసీపీ నేతలు



**కొడవలూరు, (విడవలూరు), జనవరి 5, ప్రభాతవార్త :** కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని పడదురు మండలం కొత్త వంగల్లు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చక్క మనోహర్ నెల్లూరు నగరం మాజీ మంత్రి ఆయన నివాసంలో మర్యాదపూర్వ కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం నుండి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ కార్యక్రమం, ప్రసాదం అందజేసే కార్యక్రమం చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బాబు, సోలమ్ హరిబాబు, రమణయ్య, వంశి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవారెడ్డి సదానంద రెడ్డి కుటుంబానికి దైర్యం చెప్పిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**ముత్తుకూరు, జనవరి 5, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని వైసిపి నాయకులు అశోక్ కుమార్ రెడ్డి, నాగార్జున తండ్రి అయిన సదానంద రెడ్డి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆయన మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైసిపి మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నెల్లూరు శివప్రసాద్, ఎంపిపి గెండవరం సుగుణ, సర్పంచులు ఆలపాకం శీనయ్య, వివిధ గ్రామాల వైసిపి నాయకులు ఉన్నారు.

## యువత క్రీడలవైపు ఆసక్తి పెంపొందించుకోవాలి



**కావలి, జనవరి5 ప్రభాతవార్త** యువత క్రీడలవైపు ఆసక్తి పెంపొందించుకోవాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. కావలి పట్టణంలోని మినీ స్టేడియంలో కావలి స్పోర్ట్స్ డెవలప్‌మెంట్‌వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కావలి నియోజకవర్గ, జలదంకి మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే దగుమాటి ప్రారంభించారు. ఆయన క్రికెట్‌ఆడి అందరిని ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. క్రీడాకారులకు సహకారమందిస్తామన్నారు. త్వరలో కావలి మినీస్టేడియంకు మహర్దశ పడుతుందన్నారు. శాప్ అధికారులు రావడం జరిగిందని, స్టేడియంకు అవసరమైన పనులకొరకు డిపిఆర్‌లు తయారు చేయడం జరిగిందన్నారు. స్టేడియం చదును చేయడానికి అవసరమైన మట్టితోలకాలకు సంబంధించిన ఖర్చులు తాను భరిస్తానని చెప్పడం జరిగిందన్నారు. వాకర్స్‌కు ఇబ్బందులు తలెత్తకుండా వాకింగ్‌ట్రాక్ ఏర్పాటుచేస్తామన్నారు. శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఎక్కడ చెమట చిందుతుందో అక్కడ విజయం దరిచేరుతుందన్నారు. ఎమ్మెల్యే దగుమాటికి అపూర్వస్వాగతం పలికి టోర్నమెంట్ కమిటి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, టిడిపి నేతలు మదన్‌మోహన్‌రెడ్డి, ఎంవి సిద్ధు, బుర్లా శ్రీధర్‌రెడ్డి, దేవరకొండ శ్రీను, ఆళ్ల శ్రీను, విక్రమరెడ్డి, మొగిలి కల్లయ్య, కుందుర్తి కిరణ్, రఫి, దామా మాల్యాద్రి, గంగినేని వెంకటేశ్వర్లు, శ్యానం హరి, జనిగర్ల మనోహర్, పులిమి రామిరెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న పగడాల రఘరామయ్య



**సంగం జనవరి 5 ప్రభాతవార్త** సంగం మండలం చెర్లో వంగల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీనాయకులు పగడాల రఘురామయ్య దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో టిడిపి సభ్యత్వాన్ని తీసుకున్నారు. లక్ష రూపాయాలు చెల్లించి శాశ్విత సభ్యత్వం తీసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పగడాల రఘురామయ్యను అభినందించారు.ఈకార్యక్రమంలో అన్నారెడ్డి పాళెం నీటి సంఘం అద్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, పలువురు టిడిపినాయకులున్నారు.

## సందాని భాషా కుమార్తె వివాహానికి పర్వత రెడ్డి



**నెల్లూరు రూరల్, జనవరి 5, ప్రభాతవార్త** నెల్లూరు కేజీకే కళ్యాణ మండపంలో వైసిపి నాయకులు సందాని భాషా కుమార్తె వివాహానికి మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డితో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రసన్నను అభినందించిన వైసీపీ నేతలు



**కోవూరు, జనవరి 5ప్రభాతవార్త :** మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ఆయన ని వాసంలో కోవూరుకు చెందిన వై సీపీ యువజన విభాగం సభ్యు లు అత్తిపల్లి అనూప్‌రెడ్డి కలిసి పూలమొక్కతో ప్రత్యేకంగా అభి నందిచారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వి. సుబ్బరామిరెడ్డి, కె. శ్రీధర్‌రెడ్డి, కార్తీక్, కిషోర్, తదితరులు ఉన్నారు.

## తటవర్తి వాసు ప్రమాణస్వీకారానికి తరలివెళ్లిన ఆర్యవైశ్య నేతలు



**కావలి, జనవరి 5 ప్రభాతవార్త** విజయ వాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్‌ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేష న్ ఛైర్మన్, డైరక్టర్ల ప్రమాణ స్వీకారో త్స వానికి ఆదివారం కావలి నుంచి ఆర్య వైశ్య నేతలు తరలివెళ్లారు. కావలికి చెం దిన ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తట వర్తి వాసు ప్రమాణ స్వీకారోత్సవానికి ఈ వైశ్యనేతలందరూ విజయవాడకు తర లివెళ్లారు. కావలి పట్టణంలోని అమం జీవి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అక్కడినుంచి తటవర్తి వాసుతో ఈ నేతలందరూ విజయవాడకు వెళ్లారు.